క్లుప్తంగా

టీఎన్‌జీవీఏ సంయుక్త కార్యదర్శిగా చెన్నయ్య



నియామక పత్రం అందుకుంటున్న చెన్నయ్య

కౌడిపల్లి(నర్సాపూర్): టీఎన్‌జీవీఏ జిల్లా సంయుక్త కార్యదర్శిగా చెన్నయ్యను జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ నియమించారు. కౌడిపల్లి పశువుల ఆస్పత్రిలో వెటర్నరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న చెన్నయ్యను టీఎన్‌జీఓల సంఘం తరఫున జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

లయన్స్‌క్లబ్‌కు అవార్డులు



లయన్స్‌క్లబ్ సమావేశంలో నర్సాపూర్ క్లబ్ ప్రతినిధులు

నర్సాపూర్: పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహబంధు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు పలు అవార్డులు వచ్చాయని క్లబ్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ చెప్పారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో జరిగిన రీజనల్ కాన్ఫరెన్స్‌లో తమ క్లబ్‌కు అవార్డులు అందజేశారన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శాశ్వత కుట్టుమిషన్ శిక్షణ శిబిరంతో పాటు పలు ఇతర సేవలకు 15 అవార్డులు ఇచ్చారని తెలిపారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఇతర ప్రతినిధులు రాఘవేందర్‌రావులతో పాటు క్లబ్ ప్రతినిధులు అవార్డులు అందుకున్నారని వివరించారు.

ప్రధాని సభను విజయవంతం చేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): పటాన్‌చెరువులో ఈ నెల 5న నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, 161వ జాతీయ రహదారిని ప్రారంభిస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ మరోసారి విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, కృష్ణ తదితరులున్నారు.

ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వండి

బీఆర్‌ఎస్ నేత బీరయ్య యాదవ్



పద్మారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బీరయ్య యాదవ్

మెదక్: ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని సంగారెడ్డి జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ నేత బీరయ్య యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ ఆవిర్భావం నుంచి తెలంగాణ స్వరాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి, లాఠీ దెబ్బలు తిని ఎన్నో కేసులు భరించి నేటికీ బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నానని అన్నారు. తను మెదక్ ఎంపీ టికెట్ కోసం అధిష్టానాన్ని కోరటం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై ఒక్కో నేత మద్దతు కోసం ఆదివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డికి వినతి ప్రతం అందజేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా



ఎల్‌ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): పార్టీ కార్యకర్తలకు తానెప్పుడు అండగా ఉంటానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌కు చెందిన వడ్ల రవి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిలప్‌చెడ్ గ్రామ నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆదివారం ఆమె నర్సాపూర్‌లోని తన నివాసంలో రూ. లక్ష ఎల్‌ఓసీని బాధితుడి కుమారుడు రవీందర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో చిలప్‌చెడ్ మాజీ ఉప సర్పంచ్ హన్మంత్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ వినోదరెడ్డి



పెద్దశంకరంపేటలో..



చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయిలో ..

పోలియో రహిత దేశంగా భారత్

జిల్లా వ్యాప్తంగా ఆదివారం చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. అలాగే నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డి పోలియో చుక్కల మందును చిన్నారులకు వేశారు. అనంతరం పలువురు వైద్యులు మాట్లాడుతూ.. పోలియో రహిత దేశంగా భారతదేశం నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



వెల్దుర్తిలో..



రామాయంపేటలో పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



కౌడిపల్లి పీహెచ్‌సీలో..



కొల్చారం(నర్సాపూర్): ఎనగండ్లలో ..



కొల్చారం(నర్సాపూర్): పోతంశెట్టిపల్లిలో..



చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగిలో..



టేక్మాల్(మెదక్): తంప్లూర్‌లో ..



తూప్రాన్‌లో..



చేగుంటలో..



నర్సాపూర్ రూరల్: రెడ్డిపల్లిలో ..



శివ్వంపేటలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ హరికృష్ణ

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి జాతర



లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



కోనేరులో స్నానం చేస్తున్న భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి జాతర మహోత్సవం కనుల పండువగా జరుగుతోంది. అందులో భాగంగా స్వామివారికి అర్చకులు ధనుంజయ్‌శర్మ, విద్యాకర్‌చారిలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ పరిసరాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకొని వంటావార్పు చేపట్టారు. పవిత్ర కోనేరులో స్నానమాచరించి గుట్టపై కొలువైన లక్ష్మీనర్సింహస్వామిని కాలినడక వెళ్లి దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయాల వద్ద కొనుగోలుదారులతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఈఓ శశిధర్, సిబ్బంది రామకృష్ణ, నర్సింహరెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యుత్ జీరో బిల్లులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ జీరో బిల్లులు అందిస్తున్నారు. ఆదివారం చందంపేట గ్రామంలో ట్రాన్స్‌కో సబ్ ఇంజనీర్ జీవన, లైన్‌మెన్ నాగరాజు ఆధ్వర్యంలో గృహజ్యోతి జీరో విద్యుత్ బిల్లులు అందించారు. గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా 200లోపు యూనిట్లు వినియోగిస్తున్నవారికి విద్యుత్ జీరో బిల్లులు అందిస్తున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు.



చందంపేట గ్రామంలో గృహజ్యోతి జీరో విద్యుత్ బిల్లులు అందిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

జీరో బిల్లు రానివారు నిరాశ చెందొద్దు

కొల్చారం(నర్సాపూర్): మండలంలో విద్యుత్ వినియోగదారులు ఎవరికైతే జీరో బిల్లు రానివారు నిరాశ చెందొద్దని కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని మండల ట్రాన్స్‌కో ఏఈ హైమద్ అలీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం వినియోగదారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డ్ విద్యుత్ బిల్లు జిరాక్స్ కాపీలను ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో అందజేయాలని కోరారు. వాటిని పరిశీలించి అర్హులకు జీరో బిల్లు అందజేస్తామన్నారు.

వైభవంగా గ్రామ దేవతల ప్రతిష్ఠ

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనో హరాబాద్‌లో ఆదివారం గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఊరేగించి దేవతామూర్తులకు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, తూంకుంట నర్సారెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, మహిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, ర్యాకల కృష్ణ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, అశోక్, రమేష్ చారి, నర్సింగరావు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరావు, నర్సారెడ్డి

భక్తిశ్రద్ధలతో సరస్వతీ యజ్ఞం



హోమం నిర్వహిస్తున్న పండితులు తదితరులు

మండల కేంద్రం చేగుంటలోని కన్యకపరమేశ్వరీ ఆలయంలో ఆదివారం 488వ సరస్వతి యజ్ఞం నిర్వహించారు. చేగుంట వైశ్య సంఘం నాయకులు నగేశ్ ఆధ్వర్యంలో అష్టకాల విద్యమనోహర శర్మ పాల్గొని హోమం చేశారు. మరో రెండు నెలల్లో శ్రీలంకలో సరస్వతీ యజ్ఞం నిర్వహించనున్నట్లు విద్యమనోహర శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు భూమలింగంగౌడ్, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు నవీన్, సరస్వతి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో స్వచ్ఛతే లక్ష్యం

తూప్రాన్: మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో 403 వారాలుగా ప్రతి ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆరో వార్డులో సీసీ రోడ్లపై ఉన్న చెత్తను తొలగించారు. గ్రామస్తులు సమిష్టిగా గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ప్రతీ ఆదివారం రెండు గంటల పాటు శ్రమదానం చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నామని తాజా మాజీ ఉప సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకిన్ యువత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మల్కాపూర్‌లో రోడ్లపై చెత్తను తొలగిస్తున్న గ్రామస్తులు

ఆలయాల్లో భక్తుల పూజలు



చాముండేశ్వరి ఆలయంలో భక్తులకు హారతి ఇస్తున్న అర్చకుడు



కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

చాముండేశ్వరి అమ్మవారికి భక్తుల పూజలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు సమర్పించుకున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశామన్నారు.

నల్లపోచమ్మదేవి ఆలయంలో ..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో రద్దీ నెలకొంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. పలువురు భక్తులు తలనీలాలలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి తదితరులు ఏర్పాట్లు చేశారు.

కనులపండువగా బోనాల ఊరేగింపు



డప్పులు వాయిస్తున్న మహిళా కళాకారులు

డప్పులతో ఆకట్టుకున్న కళాకారులు

మెదక్ మున్సిపాలిటీ: పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నల్ల పోచమ్మకు బోనాలు ఊరేగించి సమర్పించారు. పట్టణంలోని కోలిగడ్డ, నవాబుపేట, పిట్లంబేస్, ఫతేనగర్, దాయర తదితర వీధుల నుంచి గౌడ సంఘం మహిళలు బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల సిగాలు, పోతరాజుల గావు కేకలు, యువకుల నృత్యాలకు తోడు మహిళా కళాకారులు డప్పులు వాయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సురేందర్‌గౌడ్, కృష్ణాగౌడ్, అంజాగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, మదూరికృష్ణగౌడ్, చింతకింది రవిగౌడ్, నాగరాజుగౌడ్, ముత్యంగౌడ్, మల్లికార్జున్‌గౌడ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.



మెదక్ పట్టణంలో కొనసాగుతున్న గౌడ సంఘం బోనాల ఊరేగింపు

జప్తిశివనూర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ జామ్

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలం జప్తి శివనూర్ జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఆదివారం ఉదయం గంటపాటు ట్రాఫిక్ జామ్ అయింది. ఉదయం పది గంటల సమయంలో జాతీయ రహదారిపై వచ్చే వాహనాలు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఎదురెదురుగా రావడంతో వాహనాలు ముందుకు కదలకుండా ట్రాఫిక్ జామ్ కావడంతో వహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు చేరుకొని వాహనదారులను క్రమపద్ధతిలో పంపించారు.



జాతీయ రహదారిపై ఇరుక్కుపోయిన వాహనదారులు

శివస్వాములకు అన్నదానం

పాపన్నపేట(మెదక్): వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల కోసం పాపన్నపేట, టేక్మాల్ మండలాల శివభక్తులు ఆదివారం శ్రీశైలం వెళ్లే దారిలో మన్ననూర్ చెక్ పోస్టు వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, కిరణ్, మచ్చేందర్, శ్రవణ్‌రెడ్డి, ఆదర్శ్ తదితరులు ఉన్నారు.



అన్నదానం చేస్తున్న శివభక్తులు